## సత్య ప్రకటన

## ١٠ - بَابُ الإِقْرَارِ

750. హజ్రత్ అబూజర్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) నన్నుద్దేశ్యించి, "సత్యం పలకండి - అది ఎంత చేదుగా ఉన్నా సరే" అని ఉపదేశించారు. (ఇబ్నె హిబ్బాన్ దీనిని ప్రామాణికమైనదిగా పేర్కొన్నారు. ఇది ఒక సుదీర్ఘమయిన హదీసులోని భాగం)

(٧٥٠) عَنْ أَبِيْ ذَرٍّ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهُ قَالَ: قَالَ لِي رَسُولُ اللهِ ﷺ: «قُلِ الْحَقَّ وَلَوْ كَانَ مُرًّا». وَصَحَّحَهُ ابْنُ حِبَّانَ فِي حَدِيْثٍ طَوِيْلٍ.

### సారాంశం

నిజం నిప్పులాంటిదని మన నాట కూడా అంటారు. నిజాన్ని నిర్మొహమాటంగా, నిర్దిష్టంగా,

నిర్ద్వంద్వంగా చెప్పటమే ధర్మం. అది ఎదుటివారికి మ్రింగుడుపడకపోయినా సరే, పరిస్థితులు తమకు ప్రతికూలంగా పరిణమించినాసరే - సత్యాన్ని వీడరాదు. సత్యానికి వ్యతిరేకంగా అసత్యం ఎంత ఆర్భాటం చేసినాసరే చివరికి సత్యమే జయిస్తుంది.

**11వ అధ్యాయం**

## అప్పుగా తీసుకున్న వస్తువుల గురించి

## ١١ - بَابُ الْعَارِيَةِ

751. హ్రజత్ సమురా బిన్ జున్దుబ్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధనం - "(అరువుగా) పుచ్చుకున్న చెయ్యి తిరిగి ఇచ్చే వరకూ రుణపడి ఉంటుంది." (దీనిని అహ్మద్ మరియు నలుగురు ఉల్లేఖించారు. హాకిమ్ దీనిని సహీహ్‌గా ఖరారు చేశారు)

(٧٥١) عَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللَّهِ ﷺ: «عَلَى الْيَدِ مَا أَخَذَتْ، حَتَّى تُؤَدِّيَهُ». رَوَاهُ أَحْمَدُ وَالْأَرْبَعَةُ، وَصَحَّحَهُ الْحَاكِمُ.

**సారాంశం**

ఈ హదీసు ద్వారా స్పష్టమయ్యేదేమిటంటే ఎవరయినా ఏ వస్తువునైనా ఒకరి నుంచి అరువుగా తీసుకున్నప్పుడు దాన్ని తిరిగి ఇవ్వవలసిన బాధ్యత అతనిపై ఉంటుంది. ఈ బాధ్యతను నెరవేర్చటం అనివార్యం. అరువుగా తీసుకున్న వస్తువు జమానతు ఎవరిది? ఈ జమానతు అరువుగా తీసుకున్న వ్యక్తిపై ఉంటుందా? లేదా? దీనిపై మూడు అభిప్రాయాలున్నాయి. (1) ఎట్టి పరిస్థితిలోనూ ఈ జమానతు అరువు తీసుకున్న వానిపై ఉంటుంది. దానికి సంబంధించి షరతు పెట్టుకున్నా, పెట్టుకోకపోయినా అతనే బాధ్యుడు. హ్రజత్ ఇబ్నె అబ్బాస్ (రజి), జైద్ బిన్ అలీ (రహ్మ.లై), అతా (రహ్మ.లై), అహ్మద్ (రహ్మ.లై), ఇస్‌హాఖ్ (రహ్మ.లై), ఇమామ్ షాఫయి (రహ్మ.లై)ల అభిప్రాయం కూడా ఇదే. (2) జమానతుకు సంబంధించిన షరతు విధించబడకుండా ఉంటే అరువుగా తీసుకున్న వ్యక్తిపై ఆ బాధ్యత లేదు. (3) ఒకవేళ షరతు పెట్టినప్పటికీ అతడు ఆ వస్తువు (అప్పగింత) పట్ల స్వామి ద్రోహానికి పాల్పడకుండా ఉన్నంతవరకూ అతనిపై జమానతు బాధ్యత ఉండదు.

752. హ్రజత్ అబూహురైరా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచనం - "ఎవరయినా నీ దగ్గర

(٧٥٢) وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللَّهِ ﷺ: «أَدِّ